"మీ నాన్నగారు ఎంతో ఇష్టంతో కట్టుకున్న ఇల్లురా ఇది. కేవలం ఇటుకలు, సిమెంట్‌తో కట్టిన ఇల్లు కాదు. ఎంతో శ్రమతో, శ్రద్ధతో, ఆయన కష్టార్జితంతో కట్టిన ఇల్లు. ఈ ఇంట్లో ఎన్నో శుభకార్యాలు జరిగాయి. మీ చదువులూ ఆటలూ మీభార్యల సీమంతాలూ మీ పిల్లల బారసాలలూ... అన్నీ ఈ ఇంట్లోనే జరిగాయి. ఎంతోమంది బంధువులూ స్నేహితులూ ఈ ఇంటికి వచ్చి, మన ఆతిథ్యాన్ని స్వీకరించి, మనసారా దీవించి వెళ్ళారు. మనకెన్నో తీయని అనుభూతుల్నీ మీనాన్నగారికి తృప్తినీ ఆనందాన్నీ ఇచ్చిన ఈఇంటిని అమ్మడం నాకిష్టం లేదురా!" అంది సావిత్రి.

"మనిషేపోయాక ఇక ఇల్లెందుకమ్మా? మా ఇళ్ళకీ బంధువులూ మిత్రులూ వస్తారు. అక్కడ కొత్త అనుభూతులకు స్వాగతం పలుకుదాం. పైగా ఆర్థికంగా మేము ఇబ్బందుల్లో ఉన్నాం. ఇల్లు అమ్మితే వచ్చే డబ్బుల్తో మా సమస్యలు తీరితే నాన్న ఆత్మకూడా సంతోషిస్తుంది!" అన్నాడు వినోద్.

"లేదురా, ఆయనకు ఈ ఇల్లంటే ప్రాణం. కనీసం నేను ఉన్నంత వరకైనా ఇల్లు అమ్మకండి. కావాలంటే నా నగలన్నీ ఇస్తాను. అవి అమ్ముకుని మీఅ ప్పులు తీర్చుకోండి."

"నీ నగలు ఎన్ని ఉన్నాయమ్మా? అన్నీ అమ్మినా యాభైవేలు రావు!" అన్నాడు విజయ్ విసుగ్గా.

"అమ్మా, ఇంటి డాక్యుమెంట్లు కనబడటం లేదు. బ్యాంకు లాకర్లో పెట్టారా నాన్న?" బీరువా వెతుకుతున్న వినోద్ అడిగాడు. "లాకర్లో కాదు. నాన్న ఇంటిని బ్యాంకులో తాకట్టుపెట్టారు. నేనూ ఆ విషయం మరచిపోయాను. ఇప్పుడు నువ్వడిగితే గుర్తొచ్చింది!"

"తాకట్టుపెట్టారా? అంత అవసరం ఏం వచ్చింది?" కొడుకులిద్దరూ ఒకేసారి అడిగారు.

"మీ చదువుల కోసం".

"మా చదువుల కోసమా? మా చదువులు పూర్తయి అయిదేళ్ళు కావస్తూంది!" అన్నాడు విజయ్ అసహనంగా. బ్యాంకులోను వల్ల ఇల్లు అమ్మితే వచ్చే మొత్తంలో తన వాటా మరింత తగ్గిపోతుందన్న నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నాడు అతను.

"కావచ్చు"

"ఆయన రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసినా జీతం తప్ప మరో ఆదాయం ఆశించలేదు."

"మీకు ఎంట్రన్స్‌లో మంచి మార్కులు రాకపోతే లక్షలుఖర్చు పెట్టి ప్రైవేటు కాలేజీల్లో మిమ్మల్ని ఇంజినీరింగ్ చదివించారు."

''మరి అంత డబ్బు ఆయనకు ఎక్కణ్ణుంచి వచ్చిందనుకున్నారు?"

"మీకు ఉద్యోగాలొచ్చాక ఆయన అప్పుల గురించి మీరు అడుగుతారనీ మీ వంతు సాయం చేస్తారనీ అనుకున్నాం."

"కానీ మీకా ఆలోచన లేకపోయింది."

"మీ ముందు చేయి చాచడానికి ఆయన ఇష్టపడలేదు."

"ఆ అప్పు అలాగే నిలిచిపోయింది."

"అప్పటికీ తన పెన్షను నుంచి కొంత, పై పోర్షను బాడుగ నుంచి కొంత బ్యాంకులోనుకు కడుతూనే ఉన్నారు".

"ఇంకా ఎంత కట్టాలట?" విజయ్‌అడిగాడు.

"అయిదు లక్షలు కట్టాలి" బీరువా నుంచి తీసిన బ్యాంకు స్టేట్‌మెంట్‌ను టీపాయ్ మీదకి గిరాటేసి అన్నాడు వినోద్.

"హు, ఏడ్చినట్లేఉంది. ఈ మాత్రం దానికి ప్రపంచంలో తానొక్కడే ఇల్లు కట్టినట్లూ పిల్లల్ని చదివించినట్లూ ఫోజులు!" అన్నాడు విజయ్.

పిల్లలు భర్తను తేలిక చేసి మాట్లాడుతూంటే సావిత్రికి ఎంతో బాధేసింది.

"లోను తీసుకున్న ఆయన ఇప్పుడులేరు కదరా. అయినా ఆ అప్పు మీరు తీర్చాలా?" అని తన అనుమానం వ్యక్తం చేసింది.

"ఆయన లేకపోతేనేం? మేం బతికున్నాం కదా. ఆయన ఇంటికి ఎలా వారసులమో ఆయన అప్పుకూ వారసులమే. అయినా అవన్నీ నీకు చెప్పినా అర్థంకాదు. ఇక మమ్మల్ని వదిలెయ్!" రెండు చేతులూ జోడించి విసుగ్గా అన్నాడు వినోద్.

సావిత్రి కళ్ళ నీళ్ళు పెట్టుకుంది.

'తను చదువుకోలేదు. ఉద్యోగం చెయ్యలేదు. కానీ చెబితే అర్థం చేసుకోలేనిదేం కాదు. భర్త ప్రతి విషయం ఎంతో ఓపికతో తనతో చెప్పేవాడు. అర్థం కాకపోతే వివరించేవాడు. వీళ్ళకు అంత ఓపిక లేదు. అందుకే ఇలా విసుక్కుంటున్నారు. వీళ్ళ కోసం, వీళ్ళ ఆరోగ్యం కోసం తను ఎన్ని పూజలు చేసింది? ఎన్ని రోజులు ఉపవాసాలుంది? ఎంత ఓపికతో అన్నీ అమర్చిపెట్టింది? అవన్నీ వాళ్ళకు ఇప్పుడు గుర్తులేదు. గుర్తుచేసుకోరు కూడా' అనుకుంది.

ముఖ్యంగా కోడళ్ళ ముందు కొడుకులు తనను అలా విసుక్కోవడం ఆమెను మరింత బాధించింది.

'కోడళ్ళను కన్న కూతుళ్ళలా చూసుకున్నారు తనూ భర్తా. వాళ్ళు కల్పించుకుని భర్తల్ని వారించక పోవడం తనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తూంది. ఆర్థిక అవసరాలు అభిమానాల్ని ఇంతగా చంపేస్తాయా?' అనుకుంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది.

– – – – –

ఉదయం నిద్రలేచిన సావిత్రి గడియారం వంక చూసింది.

ఏడు గంటలు చూపిస్తూంది.

'అబ్బ, ఇంతసేపు ఎలా నిద్రపోయాను?' అనుకుంటూ పిల్లల గదిలోకి నడవబోయింది.

ఇంతలో కొడుకులు తమ కుటుంబాలతో ఉదయమే ఊరికి వెళ్ళిపోవడం గుర్తొచ్చింది ఆమెకు.

'రాత్రంతా ఏడ్చీ ఏడ్చీ నిద్రపోయేసరికి పన్నెండు దాటింది. తెల్లవారుజామునే పిల్లల ప్రయాణం. నిద్రలేమి వల్ల తల పగిలి పోతూంది. కాఫీ గొంతులో పడితే గానీ అది తగ్గదు' అనుకుంటూ గేటు దగ్గరకు వెళ్ళి పాలబ్యాగులో చెయ్యిపెట్టి చూసింది. అది ఖాళీగా ఉంది.

తల్లిని తనతో తీసుకెళుతున్నాననీ మరుసటి రోజు నుంచి పాలప్యాకెట్ అవసరం లేదనీ పాలవాడితో విజయ్ ముందు రోజు చెప్పడం గుర్తు కొచ్చింది.

'ఇంటిపై లోను ఉందనితెలిసి, ఆ నిరుత్సాహంతో నన్ను పిలుచుకుని వెళ్ళడం మరచిపోయారు ఇద్దరూ' అనుకుని నవ్వుకుంది.

షాపునుంచి పాలప్యాకెట్ తెచ్చు కోవడానికి చిల్లర కోసం ఇల్లంతా వెదికింది. ఎక్కడా చిల్లరగానీ కరెన్సీనోట్లుగానీ కనిపించలేదు.

తల నొప్పి క్షణక్షణానికి అధికం కాసాగింది.

ఏం చేయాలో తెలియక నిస్సహాయంగా నిలబడిపోయిన ఆమెకు ఎదురుగా కొక్కేనికి తగిలించి ఉన్న భర్త చొక్కా కనిపించింది. ఆశగా వెళ్ళి జేబులో చెయ్యి పెట్టింది. కొన్ని పదిరూపాయల నోట్లు ఆమె చేతికి తగిలాయి.

ఆమెకు ప్రాణం లేచివచ్చింది.

'నీకు నేనున్నాను' అని భర్త తనతోఅన్న భావన కలిగింది ఆమెకు.

'ఎప్పుడూ వంద రూపాయలకు సరిపడా పదిరూపాయల నోట్లు జేబులో ఉంచుకోవడం ఆయనకు అలవాటు. ఆ అలవాటే ఇప్పుడు తన అక్కర తీర్చింది' అనుకుంది.

కాసేపు భర్త ప్రేమను తలచుకుని ఏడ్చింది.

తర్వాత చెప్పులేసుకుని షాపుకు బయలుదేరబోతూంటే రామయ్య వచ్చాడు.

అతను ఆమె భర్త పనిచేసిన ఆఫీసులో అటెండరు.

అతను చేతిలోని ఫ్లాస్కు ఆమె చేతికిస్తూ "పిల్లలు ఊళ్ళకు వెళ్ళిపోయారని విన్నాను. వాళ్ళ పనులు వాళ్ళకుంటాయిగా మరి. మరో నాలుగు రోజులు మీరు వంట జోలికిపోకండి. కాఫీ, టిఫిన్, భోజనం అన్నీ నేను తెచ్చిస్తాను. మంచి శాకాహార హోటల్ నుంచే తెస్తాను లెండి. పదిరోజులుగా మనిషిపోయిన బాధతో, వచ్చేపోయే జనంతో బాగా అలసిపోయి ఉంటారు. నాలుగు రోజులు విశ్రాంతి తీసుకోండి. మళ్ళీ ఎటూ మనుషుల్లో పడిపోవాలి. తప్పదు!" అన్నాడు.

సావిత్రి కాఫీ రెండు కప్పుల్లో పోసి, అతనికొకటి ఇచ్చి తనొకటి తీసుకుంది.

"అమ్మా, నా కూతురి పెళ్ళికి అయ్యగారిని పదివేలు అప్పడిగాను. ఆయన తన పి.ఎఫ్. నుంచి లోను తీసుకుని నాకిచ్చారు. ప్రతి నెలా అయ్యగారి జీతం నుంచి ఆ లోన్‌కు అయ్యే కటింగ్ మొత్తం ఆయనకు నా జీతం నుంచి ఇచ్చేసే వాణ్ణి. ఆయన రిటైర్ అయ్యేలోపు ఆ అప్పు తీర్చేయాలనుకున్నానుగానీ సాధ్యం కాలేదు. ఆయన రిటైర్ అయినప్పుడు ఆ డబ్బుల్ని ఆయనకు ఇవ్వాల్సిన పి.ఎఫ్. నుంచి పట్టుకున్నారు. నేను ఈ నెల రిటైర్ అవుతున్నాను. నా కొచ్చే డబ్బుల్లోంచి మిగిలిన బాకీ మీకిచ్చేస్తాను. అటువంటి గొప్ప వ్యక్తి అప్పు ఎగ్గొడ్తే నాకు మంచి జరగదమ్మా. ఆయన దేవుడమ్మా. అటువంటి మనుషుల్ని మళ్ళీ మనం చూడలేం!" అంటూ రామయ్య ఏడవ సాగాడు.

సావిత్రి కళ్ళనిండా నీరు నిండింది.

"అమ్మా, మీపెన్షన్ పేపర్లన్నీ నేనే తెచ్చి మీ సంతకం తీసుకుంటాను. ఈ విషయంలో మీకు సహాయం చేయడానికి మా ఆఫీసులో అందరూ సిద్ధంగా ఉన్నారు!" అని చెప్పి రామయ్య శెలవు తీసుకున్నాడు.

ఆమెకు మళ్ళీ భర్త తనతో 'నేనున్నాను' అన్న భావన కలిగింది.

రామయ్య వెళ్ళి పోయాక 'రామయ్య తీసుకున్న అప్పు గురించి ఆయన నాకు చెప్పారు. కానీ పదివేలు అప్పు తీసుకున్న రామయ్య అది తీర్చాలని తపన పడుతున్నాడే. మరి పాతికేళ్ళు పిల్లల్ని పెంచి, పెద్ద చేసి చదివించామే. వాళ్ళకు తండ్రి బాధ్యత పంచుకోవాలని గానీ తల్లి ఒంటరిగా ఉంటుందన్న ఆలోచనగానీ ఎందుకు రావడంలేదు?

ఎందుకు పిల్లలు ఇలా మారిపోయారు?

పిల్లలు పెద్దవాళ్ళయ్యాక వారికీ తల్లిదండ్రులకీ మధ్య ఆర్థిక సంబంధాలు తప్ప ఇంకే బంధాలూ ఉండవా? ఆయన పిల్లల్ని ఎంతో శ్రద్ధ తీసుకుని పెంచారు.

మంచితనం, మానవత్వం, నిజాయతీ, క్రమశిక్షణ లాంటిసుగుణాలను నూరిపోశారు.

ఆయన వాటిని పాటించి చూపించారు కూడా.

తన తల్లిదండ్రుల్ని చివరి శ్వాస వదిలేవరకూ తన వద్దనే ఉంచుకుని చూసుకున్నారు.

తన తల్లి చివరి మూడు రోజులూ మంచం మీదే ఉండిపోతే విసుగూ అసహ్యం లేకుండా అన్నిరకాల సేవలూ చేశారు.

అవన్నీ పిల్లలు గమనించారు కూడా.

మరి ఈరోజు వాళ్ళు తమ తల్లి పట్ల ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు' అనుకుంది.

వెంటనే తన ప్రశ్నకు సమాధానం కూడా దొరికిందిఆమెకు.

'ఆకాలంలో టీవీలూ ఫ్రిజ్జులూ లేవు.

సంపాదించిన డబ్బు కుటుంబం కోసం, పిల్లల చదువుల కోసం ఖర్చు పెట్టేవారు.

దుబారా ఖర్చులు చేసే వారు కారు.

రాబడి, ఖర్చు దాదాపు సమానం కావడంతో పెద్దగా అప్పులు చేసే అవసరం ఉండేది కాదు. తృప్తిగా మనశ్శాంతితో బతికేవారు. కానీ ఈనాటి పరిస్థితి వేరు. పెళ్ళైన వెంటనే టీవీ, ఫ్రిజ్, ఏసీ, కంప్యూటర్, కారు అన్నీ కొనేయాలి. వీటిలో చాలా వస్తువులు స్టేటస్ సింబల్‌గా మారిపోయ్యాయి. అవసరాలకూ విలాసాలకూ తేడా తెలుసుకోలేకపోతున్నారు.

ఇంటికి నిదానంగా ఒక్కొక్కటీ అమర్చుకుందామన్న ఆలోచన, ఓపికలేదు. పైగా ఫ్లాట్లరేట్లు  పెరుగుతున్నాయనీ ఇన్‌కమ్‌టాక్స్ తగ్గుతుందనీ చేతిలో డబ్బులు లేకపోయినా ఇళ్ళు కూడా కొనేస్తున్నారు.

కంపెనీలూ బ్యాంకులూ లోన్లు ధారాళంగా ఇస్తూండటంతో అన్నిలోన్లూ తీసుకోవడం, జీతంలో ఇన్‌స్టాల్‌మెంట్లకు పోగా మిగిలింది చాలక పోవడం, దీంతో ఇబ్బందులు, విసుగు, అసహనం మొదలు. వీటన్నిటితో పాటు ఉద్యోగంలో ఒత్తిడులు, అభద్రతా భావం పెరుగుతున్నాయి.

ఇన్ని ఒత్తిడుల మధ్య పాపం తల్లి ప్రేమ, ఆమె సేవలు వీళ్ళకు గుర్తు రావడం లేదు. ఉన్నంతలో తృప్తిగా బతకడం వీళ్ళకు ఎప్పుడు అలవాటవుతుందో' అనుకుని బాధగా నిట్టూర్చింది.

– – – – –

వారం రోజులు గడచిపోయాయి.

సావిత్రికి పిల్లల నుంచి ఫోన్‌కాల్స్ లేవు. ఫోన్ మోగితే 'పిల్లల నుంచేమో' అని ఆశగా ఫోను దగ్గరికి పరిగెడుతూంది.

ఓ రోజు తన ఇంట్లోకి అడుగుపెట్టిన కొత్తవ్యక్తిని ఆశ్చర్యంగా చూసింది సావిత్రి.

"నా పేరు శ్రావణ్. బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ని!" అంటూ తన వివరాలు చెప్పాడతను.

"రండి, కూర్చోండి" అంటూ కుర్చీ చూపించింది.

"రామనాథంగారు నేను క్లర్క్‌గా ఉన్నప్పటి నుంచీ నాకు తెలుసు. ఆయన ఇల్లు కట్టడం కోసం, పిల్లల చదువుల కోసం, వాళ్ళ పెళ్ళిళ్ళ కోసం, ఎన్నోసార్లు లోన్లు తీసుకున్నారు. అయితే ఆయన ఇన్‌స్టాల్‌మెంట్ కట్టక పోవడం అన్నది ఇంతవరకూ జరగలేదు. మొదటిసారిగా ఆయన మార్ట్‌గేజ్ లోన్ ఇన్‌స్టాల్‌మెంట్ బాకీ పడింది. నాకు అనుమానమొచ్చి విచారిస్తే ఆయన చనిపోయారని తెలిసింది. మా బ్యాంకు క్రమశిక్షణ కలిగిన ఓ కస్టమర్‌ను కోల్పోయింది!" అన్నాడు బాధగా.

"నాకు ఫ్యామిలీ పెన్షన్ మొన్న శాంక్షన్ అయింది. ఈ నెల పెన్షన్ తీసుకోగానే బ్యాంకుకు వచ్చి కట్టేస్తాను!" అంది సావిత్రి నొచ్చుకుంటూ.

"అవసరం లేదమ్మా. ఆయన ఇంటిపై తీసుకున్న లోనుపై దాదాపు ఏడు లక్షలు బాకీ ఉంది. అయితే చాలా ఏళ్ళ కిందటే మా బ్యాంకు ప్రవేశపెట్టిన ఇన్సూరెన్సు స్కీములో మీ వారిలోను కూడా కవర్ అయ్యేందుకు ఆయన చేత సంతకాలు పెట్టించుకుని ప్రీమియం కట్టించుకున్నాం. రామనాథం గారు మరణించారు కనుక ఆ రుణం మొత్తం ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లిస్తుంది. మీరు నయా పైసా కూడా కట్టక్కర లేదు. నేను అప్లికేషన్ మీకు పంపిస్తాను సంతకాలు చేసి పంపండి. ఉంటానండీ!" అతను నమస్కారం చేసి వెళ్ళిపోయాడు.

సావిత్రి భర్త ఫొటో వైపు చూసింది. రామనాథం నవ్వుతున్నట్లు కనిపించింది ఆమెకు.

– – – – –

సావిత్రికొడుకులకు ఫోన్ చేసి రుణం మాఫీ అయిన విషయం చెప్పి 'ఇల్లు అమ్మకానికి పెట్టాననీ ఎవరైనా వస్తే కబురు చేస్తాననీ వచ్చి మాట్లాడు కొమ్మనీ' చెప్పింది.

కొడుకులు ఆమె ఊహించిన దాని కంటే ఎక్కువగానే సంతోషించారు.

ఆ రోజు సాయంత్రం ఊళ్లో ఉన్న వృద్ధాశ్రమానికి వెళ్ళి ఆశ్రమం మేనేజరుతో మాట్లాడింది.

త్వరలోనే తను ఆశ్రమంలో చేరతానని చెప్పింది.

సావిత్రి వివరాలు తెలుసుకున్న మేనేజరు "రామనాథంగారు చనిపోయారా? నాకా విషయమే తెలియలేదే!" అంటూ విచారం వెలిబుచ్చారు.

"ఆయన మీకు తెలుసా?" ఆశ్చర్యంగా అడిగింది సావిత్రి.

"తెలియక పోవడం ఏమిటమ్మా? ఈ ఆశ్రమం స్థలం కోసం గవర్నమెంటుకు అర్జీ పెట్టినప్పుడు కలెక్టరాఫీసులో ఆ సీట్లో ఉన్న మీ వారిని కలిశాను. ఆయన సానుకూలంగా స్పందించారు. మంచి కార్యం తలపెట్టినందుకు మమ్మల్నెంతో అభినందించారు. కలెక్టరుగారికి చెప్పి ఈ స్థలం మా కిప్పించారు. డిపార్ట్‌మెంట్‌లో ఆయనకున్న మంచిపేరు వల్ల కలెక్టరుగారు వెంటనే ఒప్పుకున్నారు. ఇంతచేసిన ఆయన మా నుంచి ఒక్కపైసా కూడా ఆశించలేదు. అటువంటి వ్యక్తి భార్య అయిన మీరు ఓ అనాథలా మా ఆశ్రమంలో చేరడం నాకు బాధగా ఉంది. మీకు అభ్యంతరం లేకపోతే మిమ్మల్ని మా ఇంటికి తీసుకెళతాను. మాతోపాటు ఉండి పోండి. మిమ్మల్ని మా అమ్మలా చూసుకుంటాను!"

సావిత్రికి కళ్ళలో నీళ్ళుతిరిగాయి.

'భర్త మంచితనం గురించి తెలుసుగానీ అది ఇంతమంది మనసుల్ని గెలుస్తుందని తను ఊహించలేదు' అనుకుంది.

'మరణించి కూడా బతికి ఉండటం' అంటే ఏమిటో ఆమెకు అర్థమైంది.

"వద్దండీ. నా వల్ల ఎవరికీ ఇబ్బంది ఉండకూడదనే పిల్లల్ని కూడా కాదనుకుని ఇక్కడికి వస్తున్నాను. పైగా ఇక్కడ ఉంటే నాకు కాలక్షేపం కూడా అవుతుంది. మీరు ఆ మాట అన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. మీరు పిల్లా పాపలతో కలకాలం చల్లగా ఉండాలి. నేను ఇల్లు అమ్మకం పనులు పూర్తయ్యాక వస్తాను!" అంటూ అతని దగ్గర శెలవు తీసుకుంది.

– – – – –

ఒకరిద్దరు సావిత్రికి ఫోన్ చేసి ఇల్లు కొనడానికి తమ ఆసక్తిని వెలిబుచ్చారు.

ఓ ఆదివారం కొడుకుల్ని రమ్మంటాననీ ఆ రోజు వచ్చి మాట్లాడమనీ వాళ్ళతో చెప్పింది సావిత్రి.

మరుసటి ఆదివారమే కొడుకులు భార్యలతో వచ్చారు.

ఆ ఆదివారం ఉదయం ఇంటి గురించి మాట్లాడటానికి వచ్చిన వ్యక్తిని చూసి "మీరు మా ఎదురింటి మేడ పైన ఉండేవారు కదా?" అని అడిగాడు వినోద్.

అతను "అవును. నా పేరు రామారావు" అంటూ తన వివరాలు చెప్ప సాగాడు.

తర్వాత "మేము చాలా ఏళ్ళు ఆ ఇంట్లోనే ఉన్నాం. ఏడాది క్రితమే ఇల్లు చాలక వేరే ఇంట్లోకి మారాం. మీ ఇంటి మండువా మా గది కిటికీ నుంచి బాగా కనబడేది. మీ కుటుంబం మమతాను రాగాలకూ తీపి అనుభవాలకూ ప్రతీకలా అనిపించేది నాకు.

ఉదయాన్నే మీ అమ్మగారు ఇంటిముందు ముగ్గులేస్తూంటే మీ తండ్రీ కొడుకులు కబుర్లు చెబుతూ కంపెనీ ఇవ్వడం, భోగి పండుగ రోజు ప్రాతఃకాలాన మీరు భోగి మంటవేస్తూంటే మీ అమ్మగారు కాఫీ తెస్తే అందరూ కలసితాగడం, దీపావళి రోజు మీ నాన్నగారు మీతో టపాకాయలు జాగ్రత్తగా కాల్పించడం, ఉదయం నాలుగు గంటలకు లేచి మీరు చదువుకుంటూంటే మీకు తోడుగా మీ నాన్నగారు కూర్చోవడం, మీ ఇంటికి తరచుగా బంధువులు, మిత్రులు రావడం, రాత్రి పూట అందరూ మండువాలో కూర్చుని పాటలు పాడటం మాకు కనిపించేది.

ఓ సారి విజయ్‌కి ఆటల్లో చేయి విరిగితే ప్రమోషన్ పరీక్ష రాయడానికి వెళ్ళిన మీ నాన్నగారు పరీక్ష రాయకుండానే తిరిగొచ్చి పుత్తూరు తీసుకెళ్ళి కట్టుకట్టించడం, నొప్పి తెలియకుండా రాత్రంతా కథలు చెబుతూ జాగారం చెయ్యడం, తన తల్లి వేసుకోవాల్సిన మాత్రల్ని ఏ పూటకాపూట గుర్తుగా ఆమె కివ్వడం, ఆవిడమంచాన పడితే సేవలు చేయడం నా మనసును కదిలించేది.

ఆయన చేసిన ఉద్యోగానికి కావాలనుకుంటే ఈ ఊళ్లో పది ఇళ్ళు కట్టించి ఉండేవారు. కానీ ఆయన తీరేవేరు. 'పై సంపాదన ఆశించని వ్యక్తి' అని ఊళ్లో మంచిపేరు తెచ్చుకున్నారు. కళ్ళ ముందు నోట్ల కట్టలు కనబడుతున్నా అవసరాలు ఇబ్బంది పెడుతున్నా చలించక నీతికి కట్టుబడి వాటికి దూరంగా ఉండటం చాలా గొప్ప విషయం. ఇక మా ఇంట్లో ఎప్పుడూ గొడవలే.

మా నాన్న గెజిటెడ్ ఆఫీసరు. లంచాలు బాగా తినేవాడు. ప్రతిరోజూ తాగొచ్చి ఇంట్లో గొడవలు చేసేవాడు. మాకు చదువు తల కెక్కేదికాదు. ఆయన చనిపోతే ఆ ఆఫీసులో నాకు ఉద్యోగం ఇచ్చారు. ఇప్పుడు నా తమ్ముళ్ళతో నాకు మనస్పర్థలు పెరుగుతున్నాయి. నాన్న ఉద్యోగం నాకొచ్చింది కాబట్టి పెద్దవాడిగా అన్ని బాధ్యతలు తీసుకోమంటారు బంధువులు. అలా తీసుకోవడం నాకు సంతోషమే కానీ ఈ విషయంలో నాకూ నా భార్యకూ మధ్య గొడవలు అవుతా ఉన్నాయి.

మనిషికి డబ్బుపుష్కలంగా లేకపోయినా ఉన్నంతలో జీవితాన్ని ఎంత ఆనందంగా అనుభవించవచ్చో మీ నాన్న గారిని చూశాక నాకు తెలిసింది.

అందుకే మీ ఇల్లుకొని మా తమ్ముళ్లను, మా అమ్మను ఇందులో చేర్చితే ఆ అదృష్టం మాకూ తగిలి మా సమస్యలు తగ్గుతాయని మా ఆశ.

చదువుకునే రోజుల్నించీ మీ ఈ ఇల్లునా 'డ్రీమ్‌హౌస్'.

'ఇటువంటి మనుషుల మధ్య నేను లేనే' అని బాధపడే వాణ్ణి.

కనీసం ఈ ఇంట్లో నివసించే అవకాశం వస్తే అది నా అదృష్టంగా భావిస్తాను.

ఆస్తుల కంటే రక్త సంబంధాలు, ఆప్యాయతలు, మమకారాలే ముఖ్యమని నమ్మేవ్యక్తిని నేను.

మా నాన్నగారి రుణం కొంతలోకొంత అయినా నెరవేర్చా నన్న తృప్తి నాకు మిగులుతుంది" అన్నాడు రామారావు.

– – – – –

రామారావు వెళ్ళిపోయాక విజయ్, వినోద్‌లు మౌనంగా కూర్చుండిపోయారు. రామారావు చెప్పిన విషయాలే పదేపదే గుర్తుకు రాసాగాయి. తమ గుండెలో ఎంతో అపురూపంగా దాచుకోవలసిన జ్ఞాపకాల్ని పరాయి వ్యక్తి వచ్చి చెపితే తప్ప గుర్తు చేసుకోలేకపోయినందుకు సిగ్గుపడ్డారు. వాళ్ళ మనసులో తప్పు చేసిన భావన కలిగింది. పశ్చాత్తాపం మొదలైంది.

రాత్రి భోజనాల సమయంలో సావిత్రి – కొడుకు, కోడళ్ళతో వాళ్ళు ఊరు వదిలి వెళ్ళాక జరిగిన విషయాలన్నీ చెప్పింది.

రామయ్య, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసరు, ఆశ్రమం మేనేజరు అన్న మాటల్ని చెప్పింది.

అది విన్న కొడుకుల మనసుల్లో పశ్చాత్తాపం మరింత పెరిగింది.

వినోద్‌కు తండ్రి తమతో తరచుగా చెప్పే కొటేషన్ 'గుడ్‌నెస్ ఈజ్ ద ఓన్లీ ఇన్‌వెస్ట్‌మెంట్ విచ్‌నెవర్ ఫెయిల్స్ టు ఎర్న్ డివిడెండ్స్' గుర్తొచ్చింది.

'నిజం నాన్నా, మీ మంచితనం డివిడెండ్లను సంపాదిం చడమే కాదు, ఎంతోమంది హృదయాల్ని కూడాగెలుచుకుంది. మా లాంటిపాపాత్ముల హృదయాలు తప్ప' అనుకుని కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

విజయ్ తల్లితో "అమ్మా, మమ్మల్ని క్షమించు. నాన్న మంచితనాన్ని ఇంతమంది గుర్తించి నా మేము కొడుకులమై ఉండీ గుర్తించలేకపోయాం. గొప్పలకు పోయి ఆర్థిక ఇబ్బందుల్లో పడి, బయటి వ్యక్తులు వచ్చి మన ఇంట్లో జరిగిన మధురమైన దృశ్యాల్ని గుర్తుచేస్తే తప్ప గుర్తుకురాని పరిస్థితిలో ఉండిపోయాం. మనం ఇల్లు అమ్మవద్దు. కింది పోర్షను రామారావు గారికి అద్దెకిద్దాం. పైపోర్షను మాత్రం ఖాళీగా ఉంచుదాం. నువ్వు మాతో వచ్చేసెయ్. ప్రతి సంవత్సరం వేసవిలో ఇక్కడకు వచ్చి ఓ వారం రోజులు హాయిగా గడుపుదాం. పాతరోజుల్ని గుర్తు చేసుకుని ఆనందిద్దాం" అన్నాడు.

"అవునమ్మా, నిన్ను ఇన్నాళ్ళూ నిర్లక్ష్యం చేసినందుకు సిగ్గుపడుతున్నాం. నువ్వు మాతో వచ్చెయ్. ఈ ఇంటి గురించీ నాన్న గారి మంచితనం, వ్యక్తిత్వం గురించీ మా పిల్లలకు కూడా చెబుదాం. ఈ ఇంటితో పాటు ఆయన పాటించిన విలువలు కూడా వాళ్ళకు వారసత్వంగా లభించనీ" అన్నాడు.

సావిత్రి భర్త ఫొటో వైపు చూసింది.

ఆయన ఆనందంతో నవ్వుతున్నట్లు కనిపించింది ఆమెకు.

'అవును మరి, మానవత్వపు విలువల్ని పిల్లలకు ఆస్తిగా ఇచ్చారు ఆయన. వాళ్ళు వాటిని నిలుపుకుంటే ఆయన ఆత్మ సంతోషిస్తుంది' అనుకుంది తృప్తిగా.

మిత్రులారా సమాజంలో ఇలాంటి యధార్థ సంఘటనలు కోకొల్లలు. ఈ రోజు మీరు మంచిహోదాలో ఉండవచ్చు గాక. మీరు ఈ భూమి మీదకు రావటానికి జన్మను ఇచ్చింది ఎవరు? మీరు అనుభవిస్తున్న ప్రస్తుత హోదా మీకు రావటానికి కారణం ఎవరు? కేవలం ఆస్తులు మాత్రమే పంచుకుంటాం. వారి బాగోగులు మాకెందుకు అంటూ జన్మనిచ్చి, కష్టపడి పెంచి పెద్దచేసి ప్రయోజకులను చేసిన కనపడే ఆ దేవుళ్ళను మరిస్తే ఎలా?

ఈ రోజు మీ తల్లిదండ్రులను ఎలా చూస్తున్నారో రేపు భవిష్యత్తులో మీ పిల్లలు మిమ్మల్ని అలాగే చూస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఈ కథ చదివిన తర్వాత అయినా సరే కొంతమంది కొడుకుల మనస్తత్వం అయినా మారుతుంది అని ఆశిస్తున్నాను. తమ స్వంతం గురించి పట్టించుకోకుండా పిల్లల భవిష్యత్తే తమ భవిష్యత్తుగా భావించి వారిని మంచి ప్రయోజకులుగా చేసిన ప్రతి ఒక్క తల్లి తండ్రికి ఈ కథ అంకితం.

**సర్వం శ్రీకృష్ణార్పణమస్తు**
**లోకాసమస్తాసుఖినోభవన్తు**

రేపటి తరానికి బతుకు, భద్రతలతో పాటు భారతీయత కూడా నేర్పండి.



Swetha's
Our Collections Make You Gorgeous In look
Fashion Collections
Swetha's
Fashion Collections
Ethnic Wear | Designer Salwar Suits
Designer Lehengas
Sarees | Customized Dresses
Daily Wear Dresses | Kids Wear | Jewellery
Presenting Fabulous Collections
One Stop Go for Women's and kid's outfits
+1-302-264-0398 / 302-277-6777
https://swethafashioncollections.ecwid.com/
https://fb.me/Pinnaswetha




Say
Sri Lucky
Financial Group
Yes!
To Your Dreams!
Swathi Sangepu
Cell: 631-317-0230
Swathfinplnr@gmail.com

# "నాటు నాటు నాటు"

**– మాధురి ఇంగువ**

**ఈ** "స్వర్ణగోళ" పురస్కారం అందుకున్న RRR చిత్ర గీతం నేడు ప్రపంచమంతా ప్రభంజనంలా అన్ని దిక్కులా వినిపిస్తోంది.

ఒక్కసారిగా కోట్లమంది హృదయం కొల్లగొట్టిన పాట – ప్రపంచవేదిక మీద తొలిసారిగా ఆసియా ఖండం నుండి, అందునా మన తెలుగు గడ్డ నుండి దూసుకు వచ్చిన పాట – "గోల్డెన్ గ్లోబ్ 2023 – బెస్ట్ ఒరిజినల్ సాంగ్" అవార్డు కైవసం చేసుకున్న "నాటు నాటు నాటు" పాట. "RRR" చిత్రం కోసం కీరవాణి గారి సంగీత సారథ్యంలో గీత రచయిత చంద్రబోస్ గారు రాసిన అచ్చ తెలుగు జానపద నృత్య గీతం "నాటు నాటు నాటు" పాటని ఇష్టపడని తెలుగువారు ఉండక పోవచ్చు.

"ఇది మన పాట, మన తెలుగుదనం ఉన్న పాట, వీక్షకులు అవాక్కయ్యేలా మన అభిమాన హీరోలు స్టెప్పులు వేసిన పాట. కనక మనకి నచ్చింది. మరి పాశ్చాత్య దేశాలలోని నూట అయిదుగురు జ్యూరీ సభ్యులకు ఎందుకు అంతలా నచ్చింది? లేడీ గాగా, టేలర్ స్విఫ్ట్, రెహానా వంటి ప్రపంచ ప్రఖ్యాత గాయనీమణుల పాటలను వెనక్కి నెట్టి, గోల్డెన్ గ్లోబ్ అవార్డును కైవసం చేసుకొనే అంత గొప్పతనం ఆ పాటలో ఏముంది?" అన్న విషయాలు ఆయన ద్వారానే తెలుసుకోవాలన్న కుతూహలంతో గీతరచయిత చంద్రబోస్ గారిని సంప్రదించినప్పుడు, ఆ పాటలోని సాంద్రత బోధపడేలా ప్రతీ వాక్యానికీ అర్థం వివరించి చెప్పారు. ఆయన చెప్పిన అర్థం ఇలా నా వాక్యాల్లో మీ ముందు ఉంచుతున్నాను. ముందుగా ఆ పాటను ఒక్కసారి ఆసాంతం గమనిద్దాం.

**పల్లవి :**

**పొలంగట్టు దుమ్ములోన**
**పోట్లగిత్త దూకినట్టు**
**పోలేరమ్మ జాతరలో**
**పోతరాజు ఊగినట్టు**
**కిర్రు సెప్పులేసుకొని**
**కర్రసాము సేసినట్టు**
**మర్రిసెట్టు నీడలోన**
**కుర్రగుంపు కూడినట్టు**
**ఎర్రజొన్న రొట్టెలోన**
**మిరపతొక్కు కలిపినట్టు**
**నా పాట సూడు**
**నా పాట సూడు**
**నా పాట సూడు**
**నాటు నాటు నాటు నాటు నాటు నాటు వీర నాటు**
**నాటు నాటు నాటు నాటు నాటు నాటు ఊర నాటు**
**నాటు నాటు నాటు పచ్చి మిరపలాగ పిచ్చ నాటు**
**నాటు నాటు నాటు విచ్చు కత్తిలాగ వెర్రి నాటు**

**చరణం 1 :**

**గుండెలదిరిపోయేలా**
**దండనకర మోగినట్టు**
**సెవులు సిల్లు పడేలాగ**
**కీసుపిట్ట కూసినట్టు**
**ఏలు సిటికలేసేలా యవ్వారం సాగినట్టు**
**కాలు సిందు తొక్కేలా దుమ్మారం రేగినట్టు**
**ఒళ్ళు సెమట పట్టేలా వీరంగం సేసినట్టు**
**నా పాట సూడు**
**నా పాట సూడు**
**నా పాట సూడు**
**నాటు నాటు నాటు నాటు నాటు నాటు... వీర నాటు**
**నాటు నాటు నాటు నాటు నాటు నాటు... ఊర నాటు**
**నాటు నాటు నాటు... గడ్డపారలాగ చెడ్డ నాటు**
**నాటు నాటు నాటు... ఉక్కపోతలాగ తిక్క నాటు**

**చరణం 2 :**

**భూమి దద్దరిల్లేలా**
**ఒంటిలోని రగతమంతా**

**రంకెలేసి ఎగిరేలా**
**ఏసేయ్ రో ఎకాఎకీ**
**నాటు నాటు నాటు... వాహ్... ఏస్కో**
**అరె దుమ్ము దుమ్ము దులిపేలా**
**లోపలున్న పానమంతా దుముకు దుముకులాడే**
**దూకెయ్ రో సరాసరి**
**నాటు నాటు నాటు**

- - - - -

ఈ పాట రాయవలసిన నేపథ్యం గురించి దర్శకులు రాజమౌళి గారు గీతరచయిత చంద్రబోస్ గారికి చెప్పినప్పుడు 'ఇది నృత్య ప్రధానగీతం, సాహిత్యంలో సబ్జెక్ట్ మాత్రం మీ ఇష్టం' అని పూర్తి స్వేచ్ఛని ఇచ్చారుట.

'నృత్య ప్రధాన గీతం కాబట్టి, చిత్రం ప్రకారం వందేళ్ళ క్రితం నాటి కథ కాబట్టి - ఆనాటి పల్లె ప్రజల నృత్యంలో ఉన్న ఊపు, వేగం, నాటుదనం, తెలుగుదనం గురించి ఈనాటి యువతకు అర్థం అయ్యే రీతిలో అచ్చతెలుగు పదాల అల్లికతో ఒక పాట రాయాలి' అని భావించారు చంద్రబోస్ గారు. ఇలాంటి చక్కని సందర్భం, స్వేచ్ఛా దొరికినప్పుడల్లా తెలుగు భాషాభిమానాన్ని చాటుకుంటూనే ఉన్నారు ఆయన. ఈ పాటలో అంతర్లీనంగా ఉన్న ఎన్నో అంశాలలో ఒకటి - కథలో రామ్ ఆంధ్రా నించీ, భీమ్ తెలంగాణ నించీ వస్తారు కనక, ఆయా మాండలికాలు కుడా అక్కడక్కడా స్పృశించారు రచయిత. ఇంకా లోతుగా గమనించే కొద్దీ అంతర్లీనంగా ఎన్నో ప్రత్యేకత అంశాలు ఉన్నాయి ఈ పాటలో. అవన్నీ ఈ వ్యాసంలో ముందుకెళ్ళే కొద్దీ సంపూర్ణంగా తెలుస్తాయి. ఈ నాటు పాట ఇప్పటి మాస్ సాంగ్ అనే పదానికి అప్పటి తెలుగు రూపం. అప్పట్లో నాటు - మోటు - మొరటు వంటి అచ్చతెలుగు పదాలు వాడేవారు పల్లెల్లో.

ఈ నాటు పాటలో నృత్యం ఎలా ఉండబోతోందో పల్లవిలోనే చెప్పారు కవి.

***"పొలంగట్టు దుమ్ములోన పొట్లగిత్త దూకినట్టు"***

***అనడంలో ఒక పల్లె పౌరుషం కనిపిస్తుంది.***

***"పోలేరమ్మ జాతరలో పోతరాజు ఊగినట్టు"***

అనడంలో పల్లె సంప్రదాయ నృత్యంలో ఉన్న భక్తి, చిన్న గగుర్పాటుతో పాటు గొప్ప ఊపు, వేగం, పారవశ్యం... తెలీకుండానే పక్కవాడి చేత కూడా కాలు కదిపించే గుణం కనిపిస్తుంది.

***"కిర్రు సెప్పులేసుకొని కర్రసాము సేసినట్టు"***

అనడం ఒక కుర్రకారు సాహస విన్యాసాన్ని సూచిస్తుంది.

***"మర్రిసెట్టు నీడలోన కుర్రగుంపు కూడినట్టు"***

అంటే ఒక సంఘటిత యువశక్తికి సూచకం.

***"ఎర్రజొన్న రొట్టెలోన మిరప తొక్కు కలిపినట్టు"***

అనడం ఆనాటి మన వ్యవసాయ సంప్రదాయాన్ని, ఆర్థిక స్థితినీ, ఆహారపుటలవాట్లనీ, అదిచ్చే చేవనీ సూచిస్తుంది. పల్లవిలో ఆ నాటు నాట్య విన్యాసాలను - ఆనాటి మన సామాజిక అంశాలలోని చేవతో పోల్చారు. మొదటి చరణంలో... ఆ నృత్యం వల్ల ఒంట్లోని ప్రతీ అంగం ఎలా పూనకాలతో పులకరించిపోతోందో చెప్పారు చంద్రబోస్ గారు.

***"గుండెలదిరిపోయేలా డండనకర మోగినట్టు***
***సెవులు సిల్లు పడేలాగ కీసుపిట్ట కూసినట్ట***
***ఏలు సిటికలేసేలా యవ్వారం సాగినట్టు***
***కాలు సిందు తొక్కేలా దుమ్మారం రేగినట్టు***
***ఒళ్ళు సెమట పట్టేలా వీరంగం సేసినట్టు"***

అనడంలో ఆ పల్లె నాటు నృత్యానికి గుండె అదురు పెరిగి, వేళ్లతో చిటికెలు వేసి, కాలు కదం తొక్కి, ఒళ్ళు చెమట పట్టి ఆపాదమస్తకం పరవశంతో ఊగిపోతుంది అని స్వభావోక్తి అలంకారం స్ఫురించేలా చెప్పారు కవి. ఇక్కడ కీసుపిట్ట గురించి చెప్పుకోవాలి, ఇదేదో పిచ్చుకలాగా కాలగర్భంలో కలిసిపోయిన పిట్ట కాదు, తెలంగాణా మాండలీకంలో కీసుపిట్ట అంటే ఈల వేయడం.ఇది పాతకాలం నాటి పల్లెపదం.

అలాగే రెండో చరణంలోని ఉపమానాలలో కవితాత్మక భావావేశం గోచరిస్తుంది.

***"భూమి దద్దరిల్లేలా... ఒంటిలోని రగతమంతా రంకెలేసి ఎగిరేలా, దుమ్ము దుమ్ము దులిపేలా***
***లోపలున్న పానమంతా దుముకుదుముకులాడేలా"***

అనడంలో, వేగం హెచ్చిన నాట్యం వల్ల రక్తం అంతా ఎగజిమ్మడాన్ని కూడా రోషంగా, కవితాత్మకంగా...

***"రగతమంతా రంకెలేసి ఎగరడం"*** అంటూ పౌరుషాన్నీ, పోటీతత్వాన్ని సూచించేలా గొప్పగా భావవ్యక్తీకరణ చేశారు రచయిత.

***"లోపలున్న ప్రాణం అంతా ఆవేశంగా ఉప్పొంగింది"*** అనే ఉత్ప్రేక్షని తెలంగాణా మాండలీకంలో ***"లోపలున్న పానమంతా దుముకు దుముకులాడటం"*** అంటూ కవితాత్మకంగా వ్యక్తపరిచారు చంద్రబోస్ గారు.

అలాగే, తొక్కు, కీసుపిట్ట, పానం దుముకులాడటం వంటి తెలంగాణ మాండలీకాలనీ, వాటితోపాటే ఆంధ్రా మాండలీకాలనీ కూడా సమానంగా పాటనిండా పోదిగారు రచయిత. కళారూపం ఏదయినా... అది ప్రజల వాడుక మాటల్లో ఉన్నప్పుడే అది అన్ని వర్గాల వారిని చేరి సంపూర్ణత్వం సంతరించుకొని పదికాలాల పాటు నిలబడుతుంది.

ఇంత భావసాంద్రత ఉన్న ఈ పాటను "గోల్డెన్ గ్లోబ్" జ్యూరీలోని సభ్యులయిన దర్శకులు, రచయితలు, విమర్శకులు, సామాన్య శ్రోతలు, విభిన్న విభాగాలకు చెందిన నూటయిదుగురు జడ్జీలు, ఆంగ్లంలోకి అనువదించుకొని, ప్రతీ మాటను క్షుణ్ణంగా అవగతం చేసుకొని, అందులో అభ్యంతరకరమైన అంశాలు కానీ, ఎవరి మనోభావాలు దెబ్బతినే అంశాలు కానీ లేవని ఒకటికి వందసార్లు గమనించుకొని, భావవ్యక్తీకరణ శైలిని కూడా గమనించి ఒక నిర్ణయానికి వచ్చారు, శ్రోతల ఉత్సాహం ద్విగుణీకృతం చేసే గొప్ప సంగీతం అందించిన కీరవాణి గారి బాణీ కూడా, నూటైదుగురు జ్యూరీ సభ్యులకు వంక పెట్టడానికి లేనివిధంగా నచ్చి ఈ గోల్డెన్ గ్లోబ్ 2023 అవార్డుని సగర్వంగా ప్రకటించారు.

ఈ పోటీలో ప్రపంచ ప్రఖ్యాత గాయనీమణులు, లేడీ గాగా, టేలర్ స్విఫ్ట్, రెహానా వంటి వారిని దాటుకొని ఒక తెలుగువాడి పాట గెలిచింది. ఆసియా ఖండం నించి తొలిసారిగా, నిజానికి భారతదేశం నుండి కుడా తొట్టతొలిసారిగా ఒక సంగీత దర్శకుడు, గీత రచయిత ఈ గోల్డెన్ గ్లోబ్ అవార్డు దక్కించుకోవడం, తెలుగు పాట ఘనతను లోకానికి సగర్వంగా చాటిచెప్పడం అనేది చారిత్రకం. ఆ సంగీత దర్శకుడు - గీత రచయిత మన తెలుగువారైన కీరవాణి గారు చంద్రబోస్ గారు అవడం ప్రతీ తెలుగోడి గుండెకీ ఆనందదాయకం.

***"చరిత్రలో నీకో కొన్ని పేజీలుండాలి"***

అని తన కలంతో చెప్పి ఆగక, దాన్ని నిజం చేసి చూపించారు చంద్రబోస్ గారు.

ఈ సందర్భంగా, గోల్డెన్ గ్లోబ్ అవార్డు గ్రహీత మరియు ఆస్కార్ అవార్డు కుడా గెలుచుకొని చరిత్ర సృష్టించిన శ్రీ కీరవాణి గారికి, శ్రీ చంద్రబోస్ గారికి ప్రతీ తెలుగు ప్రేక్షకుడి తరపున శతాధిక శుభాకాంక్షలు.

- జైహింద్ -


**మాధురి ఇంగువ**
రచయిత్రి (USA)

Courtesy : Film Music Brethren

రచయిత్రి మాధురి గారు నాటు నాటు పాటలోని పదాలను, భావాలను, రచయిత వ్రాసిన పద్ధతిని చాలా బాగా అందరికి అర్థమయ్యేలా చెప్పారు. ఇది చదివిన తర్వాత అనిపిస్తుంది ఎవరికైనా ఎందుకు ఆస్కార్ ఇచ్చారో ఈ పాటకి, రచయితకు, సంగీత దర్శకునికి. Great award for great song.


/ Zelle
201 699 8028
VARNA JEWELS & DRAPES
Premium Fashion
Jewelry & Sarees
Instagram
@varnajewelss


SAVE
SOIL
ACTION NOW
Let Us Make It Happen
savesoil.org


Sadhguru
offers
Inner
Engineering
Technologies for Wellbeing
Atlanta
June 3 - 4
Los Angeles
June 24 - 25
Receive the powerful 21-minute
yogic practice from Sadhguru in person
InnerEngineering.com
EARLY BIRD OFFER UNTIL APR 25

# పుస్తకాన్ని ప్రేమించిన వ్యక్తుల కోటేషన్స్

ఒక కోటి రూపాయలు మీకు దొరికితే మీరేం చేస్తారు అని అడిగితే, ఒక గ్రంథాలయాన్ని కట్టేస్తా అన్నారు – ***మహాత్మగాంధీ***

ఎవరూ లేని ఒక దీవిలో మిమ్మల్ని ఒంటరిగా వదిలేస్తే ఏమి చేస్తారు అని అడిగితే, పుస్తకాలతో ఆనందంగా గడిపి రెట్టింపు సంతోషంతో తిరిగి వస్తా అన్నారు – ***నెహ్రూ***

మరిచిపోకుండా నా సమాధిపైన రాయండి, ఇక్కడ పుస్తకాల పురుగు శాశ్వత నిద్రలో ఉన్నదని అన్నారు – ***ఫ్రెడ్రంట్ రసెల్***

మానవుడు సృష్టించిన వాటిలో గొప్పది ఏది అన్నప్పుడు, కొంచం కూడా ఆలోచించకుండా పుస్తకం అని చెప్పారు – ***ఆల్బర్ట్ ఐన్‌స్టిన్***

ఇంకే స్వేచ్ఛ నాకు వద్దు, జైలులో పుస్తక పఠనానికి అనుమతి కావాలని కోరారు – ***నెల్సన్ మండేలా***

తుపాకీ కంటే పెద్ద ఆయుధం, పుస్తకం అన్నారు – ***లెనిన్***

పుట్టినరోజు కానుకగా ఏమి కావాలని కోరినప్పుడు పుస్తకాలు కావాలని కోరుకున్న వ్యక్తికి లక్షల పుస్తకాలు వచ్చి పడ్డాయంట, కానుకగా ఆ  వ్యక్తి – ***లెనిన్***

ఒక్కో చిత్రం నటించాక,  తనకు వచ్చిన పారితోషికంతో మొదట 100 డాలర్లకు పుస్తకాలను కొనేవారు – ***చార్లీ చాప్లిన్***

ఒక పిల్లాడికి మీరు ఇవ్వాల్సిన గొప్ప బహుమతి ఏది అంటే? పుస్తకమే అన్నారు – ***విన్‌స్టెన్  చర్చిల్***

భయంకరమైన యుద్ధ ఆయుధాలు ఏవి అని అడిగినప్పుడు, పుస్తకాలని చెప్పారు – ***మార్టిన్ లూథర్‌కింగ్***

తనకు ఉరివేసి క్షణం ముందు వరకు,  పుస్తక పఠనం చేస్తూ ఉన్న వ్యక్తి – ***భగత్ సింగ్***

నేను ఇంతవరకు చదవని పుస్తకాన్ని తీసుకువచ్చి నన్ను కలిసినవ్యక్తి నా ప్రాణ స్నేహితుడవుతాడు అన్నారు – ***అబ్రహం లింకన్***

వెయ్యి పుస్తకాలు చదివిన వ్యక్తి ఉంటె చూపండి, అతడే నా మార్గదర్శి అన్నారు – ***జూలియస్ సీసర్***

ప్రపంచపటంలో కనిపించే ప్రతి మూలకు వెళ్లాలని ఆశపడుతున్నావా,  అయితే గ్రంథాలయానికి వెళ్ళమన్నారు – ***టెస్కార్డ్స్***

జీవితం విరక్తి చెందినప్పుడు లేదా కొత్త జీవితం ప్రారంభించాలి అనుకున్నప్పుడు, ఒక మంచి పుస్తకం చదివి మొదలుపెట్టు అన్నారు – ***ఇంగర్సాల్.***

వ్యాయామం ఎలా శారీరక ఆరోగ్యమో, అలా పుస్తక పఠనం మనసుకు వ్యాయామం ఆరోగ్యం అన్నారు – సిగ్మెంట్ ఫ్రాయిడ్

పుస్తక పఠనం అలవాటు ఉన్న వ్యక్తిని,  పరిపూర్ణ మనిషిగా మార్చేస్తుంది పుస్తకం అంటారు. ప్రముఖుల ఎందరికో వెలుగు పంచింది. వారిని వెలుగులోకి తెచ్చింది పుస్తకాలే ముఖ పుస్తకం పట్టుకుని నిజ పుస్తకాన్ని మరిచాము. చదవాలి అనే ఆలోచనా ఆసక్తి ఉంటె చాలు ఎన్నో మంచి పుస్తకాలు వేలల్లో ఉన్నాయి చదవండి, చదివించండి.


BANDHANI4U
2023 Spring Collection
Contact Information:
Nila (732)-589-2271 | Paranjay (732)-742-4337
Facebook.com/bandhani4u
Instagram.com/bandhani4U
www.Bandhani4U.com
Bandhni4U
For the occasions where details matter the most
732-589-2271


SHIKHA'S GLORY
by Sheetal Patel
VISIT ONLY BY
APPOINTMENT
(978)996-3323

# Financial Planning : Helping You See the Big Picture



**Shrinivas Penugonda,** MBA, APMA
Managing Director-Financial Advisor
**Ameriprise Financial**
Next level Financial Advisors
790 Pennlyn blue bell pike
Suite 300, Blue Bell, PA 19422
P : 215-259-3421
F : 610-450-6127
SPenugonda@ampf.com

Do you picture yourself owning a new home, starting a business, or retiring comfortably? These are a few of the financial goals that may be important to you, and each comes with a price tag attached. That's where financial planning comes in. Financial planning is a process that can help you target your goals by evaluating your whole financial picture, then outlining strategies that are tailored to your individual needs and available resources. Why is financial planning important? A comprehensive financial plan serves as a framework for organizing the pieces of your financial picture. With a financial plan in place, you'll be better able to focus on your goals and understand what it will take to reach them.




One of the main benefits of having a financial plan is that it can help you balance competing financial priorities. A financial plan will clearly show you how your financial goals are related--for example, how saving for your children's college education might impact your ability to save for retirement. Then you can use the information you've gleaned to decide how to prioritize your goals, implement specific strategies, and choose suitable products or services. Best of all, you'll know that your financial life is headed in the right direction.

**The financial planning process**

Creating and implementing a comprehensive financial plan generally involves working with financial professionals to:

- Develop a clear picture of your current financial situation by reviewing your income, assets, and liabilities, and evaluating your insurance coverage, your investment portfolio, your tax exposure, and your estate plan
- Establish and prioritize financial goals and time frames for achieving these goals
- Implement strategies that address your current financial weaknesses and build on your financial strengths
- Choose specific products and services that are tailored to help meet your financial objectives*
- Monitor your plan, making adjustments as your goals, time frames, or circumstances change.

**Some members of the team**

The financial planning process can involve a number of professionals.

Financial planners typically play a central role in the process, focusing on your overall financial plan, and often coordinating the activities of other professionals who have expertise in specific areas.

Accountants or tax attorneys provide advice on federal and state tax issues.

Estate planning attorneys help you plan your estate and give advice on transferring and managing your assets before and after your death.

Insurance professionals evaluate insurance needs and recommend appropriate products and strategies.

Investment advisors provide advice about investment options and asset allocation, and can help you plan a strategy to manage your investment portfolio.

The most important member of the team, however, is you. Your needs and objectives drive the team, and once you've carefully considered any recommendations, all decisions lie in your hands.

Why can't I do it myself? You can, if you have enough time and knowledge, but developing a comprehensive financial plan may require expertise in several areas. A financial professional can give you objective information and help you weigh your alternatives, saving you time and ensuring that all angles of your financial picture are covered. Staying on track The financial planning process doesn't end once your initial plan has been created. Your plan should generally be reviewed at least once a year to make sure that it's up-to-date. It's also possible that you'll need to modify your plan due to changes in your personal circumstances or the economy. Here are some of the events that might trigger a review of your

**financial plan:**

- Your goals or time horizons change
- You experience a life-changing event such as marriage, the birth of a child, health problems, or a job loss
- You have a specific or immediate financial planning need (e.g., drafting a will, managing a distribution from a retirement account, paying long-term care expenses)
- Your income or expenses substantially increase or decrease
- Your portfolio hasn't performed as expected
- You're affected by changes to the economy or tax laws.

**Common questions about financial planning**

**What if I'm too busy?**

Don't wait until you're in the midst of a financial crisis before beginning the planning process. The sooner you start, the more options you may have.

**Is the financial planning process complicated?**

Each financial plan is tailored to the needs of the individual, so how complicated the process will be depends on your individual circumstances. But no matter what type of help you need, a financial professional will work hard to make the process as easy as possible, and will gladly answer all of your questions.

**What if my spouse and I disagree?**

A financial professional is trained to listen to your concerns, identify any underlying issues, and help you find common ground.

**Can I still control my own finances?**

Financial professionals make recommendations, not decisions. You retain control over your finances. Recommendations will be based on your needs, values, goals, and time frames. You decide which recommendations to follow, then work with a financial professional to implement them.

* There is no assurance that working with a financial professional will improve investment results. Common financial goals

- Saving and investing for retirement
- Saving and investing for college
- Establishing an emergency fund
- Providing for your family in the event of your death
- Minimizing income or estate taxes

**IMPORTANT DISCLOSURES**

Broadridge Investor Communication Solutions, Inc. does not provide investment, tax, legal, or retirement advice or recommendations. The information presented here is not specific to any individual's personal circumstances.

To the extent that this material concerns tax matters, it is not intended or written to be used, and cannot be used, by a taxpayer for the purpose of avoiding penalties that may be imposed by law. Each taxpayer should seek independent advice from a tax professional based on his or her individual circumstances.

These materials are provided for general information and educational purposes based upon publicly available information from sources believed to be reliable - we cannot assure the accuracy or completeness of these materials. The information in these materials may change at any time and without notice. ●

MK
CREATIONS
MALINI & KALPANA



Sri Jewellers LLC
Amrita Kolupoti, GIA AJP

Belle Mead, NJ-08502
E-mail: srijewellersusa@gmail.com

C: +1 732 618 1715
HTTPS://www.instagram.com/srijewellersusa

# TAGDV Golden Jubilee Event Committees



**Rammohanrao Talluri**
Cultural, Chair



**ArunKumar Soma**
Cultural, Co-Chair



**Pavan Kotepalli**
Cultural



**Sandhya Nandipati**
Cultural



**Srinivas Rachapudi**
Cultural




**Swetha Kommoji**
Cultural & Sports, Co-Chair



**Alekhya Bolla**
Cultural



**Arun Kolisetty**
Cultural



**Neelima Voleti**
Cultural



**Suresh Yelamarthy**
Venue Management, Chair



**Jeevan Varadha**
Venue Management



**Aravind Vinnakota**
Venue Management



**Aravind Paruchuri**
Registration, Chair



**Raja Gandhe**
Registration, Co-Chair



**Hareesh Annabathina**
Communication, Chair



**Satish Nalla**
Communication, Co-Chair



**Mallik Bolla**
Vendor Exhibits, Chair



**Srikar Gampa**
Vendor Exhibits, Co-Chair



**Vykunta Guptha**
Vendor Exhibits & Stage



**Sangameswara Devisetti**
Vendor Exhibits & Souvenir

Golden Jubilee Celebrations

# TAGDV Golden Jubilee Event Committees



Madhu Budati
Stage Management, Chair



Krishna Dasarim
Stage Management



Jagadish
Stage Management



Aditya Tanguturi
Stage Management



Satyanarayana Yasa
Sports, Chair



Devender Reddy Kaitha
Reception, Chair



Ramakrishna Malneedi
Reception, Co-Chair



Latha Akula
Reception



Anshu R Akula
Reception



Srini Amrisetti
Media Relations, Co-Chair



Sai Sudharshan lingutla
Media & Web Hosting, Chair



Vasudev Reddy Arjula
Media Relations



Arun Rudra
Digital Content



Neelaveni Kandukuri
Women's Forum, Chair



Soundarya Madadi
Women's Forum, Co-Chair



Ravi Indrakanti
Food Management, Chair



Srikanth Chunduri
Food Management, Co-Chair & Souvenir



Satish Pulyapudi
Food Management



Lava Kumar
Food Management & Hospitality



Prashanth Pasupula
Web Design, Chair

Golden Jubilee Celebrations

# TAGDV Golden Jubilee Event Committees


Vikram Reddy Arjula
Hospitality, Chair


Naren Reddy
Hospitality Co-Chair


Muralidhar Kamishetti
Hospitality


Madhu Kolli
Hospitality


Bhaskar Makkena
Web Design


Ramanakumar Rakothu
AudioVideo, Chair


Ravi Mayreddy
Souvenir


Srinivas Sagaram
Awards Committee


Surendar Bhoopathy
Awards Committee


Radha Alla
Awards Committee


Sreeni Samudrala
Venue Management


Naveen Kattamuri
Venue Management

Golden Jubilee Celebrations

ViSiONS

*indulge in an ethnic lifestyle*

by VALLi ALURi

**When - April 8th, 2022**

**Where - the TAGDV 50th GOLDEN JUBILEE CELEBRATIONS!**

**Location- VALLEY FORGE CASINO, KING OF PRUSSIA, PA**

www.ViSiONSbyALURi.com www.tagdv50.com

# చిన్నారి బాలలే చిరుదివ్వెలు

**- భైతి దుర్గయ్య**



విద్యాబుద్దులతో, ఆటపాటలతో ఆనందంగా సాగే బాల్య దశ ప్రతి మనిషి జీవితంలో మరపురాని మధుర స్మృతిగా నిలుస్తుంది. ఈ కార్పోరేట్ విద్యా ప్రపంచంలో పిల్లలను యంత్రాలుగా మలిచే తల్లిదండ్రులు, తమ ప్రత్యేకత నిలుపుకోవడానికి పుస్తకాల బరువు పెంచే పాఠశాల యాజమాన్యాలు, ఆటపాటలకు ఆమడ దూరంగా విద్యాభ్యాసం చేస్తున్న బాలల పరిస్థితి దయనీయం. విపరీతమైన స్వేచ్ఛ వినాశనానికి దారి తీస్తుందనే ఉద్దేశ్యంతో అమలు పరిచే క్రమశిక్షణ వారి పాలిట కారాగార వాసమవుతుంది.

నేటి బాలలే రేపటి పౌరులు. భావి భారతాన్ని అందంగా ఆవిష్కరించేది బాల సాహిత్యం. నేటి పిల్లలలో నైతికత, సామాజికత, మానవత, సహృదయత, ఆధ్యాత్మికత, క్రమశిక్షణ మొదలైన సుగుణ లక్షణాలు అలవడాలంటే, వారి కల్మషం లేని మనసులను సాహిత్యం వైపు కు మరల్చాలి. అందుకు సరైన వేదిక బాల సాహిత్యం.

పూర్వ కాలంలో పిల్లలు అమ్మమ్మ, నాయనమ్మ, తాతయ్యల దగ్గర వెన్నెల రాత్రుల్లో కథలు వినేవారు. నక్షత్రాలను చూసుకుంటూ పెద్దవారు చెప్పిన నీతి కథలు వినే పిల్లలు హద్దులు లేని ఆనందాన్ని అనుభవించేవారు. మారుతున్న సామాజిక మార్పుల వలన ఇప్పుడు ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయాయి. చదువు, మార్కులు, ర్యాంకులు అనే మూస పద్ధతిలో పిల్లల పవిత్ర మనసులను కలుషితం చేస్తూ, వారిని మరబొమ్మలుగా మారుస్తున్నారు. బాలలను పెట్టుబడి సాధనాలుగా మార్చి, విద్యను వ్యాపార వస్తువుగా మార్చారు.

పాఠ్యపుస్తకాలు పిల్లలకు విజ్ఞానాన్ని అందిస్తే, కథల పుస్తకాలు వారిలో ఉన్న సృజనాత్మక అంశాలను, జీవన నైపుణ్యాలను అందిస్తాయి. వారిలో ఆలోచనాశక్తిని రేకెత్తించి, రేపటి సమాజంలో ఉత్తమ వ్యక్తిత్వం గల మనుషులుగా తీర్చిదిద్దుతుంది. సాహిత్యం ద్వారానే బాలలలో సంపూర్ణ వికాసం కలుగుతుందని, అందుకు అభివృద్ధి చెందిన ఎందరో విద్యార్థుల జీవితాలే నిదర్శనం.

పాఠశాల అంటే కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితమైన వేదిక కాదు. విద్యార్థులను మార్కులు, గ్రేడులు, ర్యాంకుల కోసం మరబొమ్మలను తయారుచేసే పరిశ్రమ కూడా ఎంత మాత్రం కాదు. బాలలలో అన్వేషణ, చర్చ, నైతిక విచక్షణ జ్ఞానం లాంటి అంశాలను పెంపొందించడానికి సాహిత్యం ఉపయోగపడుతుందనే భావనతో విద్యార్థుల దృష్టి బాల్యం నుండే రచనా వ్యాసంగం వైపు ఆకర్షింపచేయడం అవసరం. ఇది విద్యలో రాణించడానికి ఎంతగానో తోడ్పడుతుంది.

విద్యార్థుల ఉత్తమ అభ్యసనములో మరియు సత్ప్రవర్తన, నడవడి కలిగియుండడంలో బాల సాహిత్యం పోషిస్తున్న పాత్ర అసాధారణమైనది. విద్యార్థుల సమగ్ర వికాసానికి పాఠ్య అంశాల బోధనతో పాటు వారిలో ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికి తీయడానికి వారిలో బాల సాహిత్య అభిరుచిని పెంపొందించడానికి కృషి చేయవలసిన అవసరం ఉన్నది.

విద్యార్థులు చెడు మార్గంలో పయనించకుండా బాల్యం నుండే సాహిత్యాభిలాష వారిలో కల్పిస్తే, రేపటి తరానికి మంచి

చేసినవారమవుతామనే చిత్తశుద్ధితో రాష్ట్ర స్థాయిలోనే కొన్ని పాఠశాలల ఉపాధ్యాయులు నిస్వార్థంగా శ్రమిస్తున్నారు. పిల్లల సృజనాత్మక అంశాలకు సంబందించి కథలు, కవితలు, పద్యాలు, వ్యాసాలు లాంటి సాహితి ప్రక్రియల్లో రచనలు చేయిస్తూ పుస్తకాలు కూడా రూపొందిస్తున్నారు. ముఖ్యంగా చెప్పుకోవలసింది తెలంగాణ రాష్ట్రంలోని జక్కాపూర్ పాఠశాల గురించి. ఇక్కడి విద్యార్థులు వ్రాసిన కథల పుస్తకానికి రెండు తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా అమెరికాలో కూడా ప్రశంసలు లభించాయి. నాలుగు నెలల్లోనే రెండు ముద్రణలు పూర్తి చేసుకున్న ఈ "జక్కాపూర్ బడి పిల్లల కథలు" పుస్తకం చాలా మందిని ప్రభావితం చేసింది. ఎంతో మందికి ప్రేరణగా నిలిచింది. బాల సాహిత్య చరిత్రలోనే అరుదైన గౌరవాన్ని పొందింది. ఊరి పేరుతోనే పుస్తకాలు రూపొందించాలనే ఆలోచనలకు అంకురార్పణ చేసింది. ప్రముఖ బాల సాహితివేత్త గరిపెల్లి అశోక్ గారు గడిచిన పదిహేను సంవత్సరాల నుండి సేకరించిన వివరాల ప్రకారం ఇప్పటి వరకు బాల సాహిత్యం లో 389 పుస్తకాలు వెలువడగా, గత సంవత్సరంలో పిల్లలు వ్రాసిన పుస్తకాలు 36, పిల్లల కోసం పెద్దలు వ్రాసిన పుస్తకాలు 26 వరకు ఆవిష్కరించబడినవి.

పిల్లలను కాలంతో పోటీపడమంటూ మార్కుల యంత్రాల్లా మార్చి ఒత్తిడి పెంచుతుంది నేటి సమాజం. మరొక వైపు ఇంటర్నెట్, టివి, స్మార్ట్‌ఫోన్‌లు బాలల మనసులను కల్మషం చేస్తున్నవి. అలాంటి విద్యార్థుల దృష్టి బాల్యం నుండే సాహిత్యం వైపు మళ్లించే గురుతర బాధ్యత నేటి ఉపాధ్యాయులపైన ఉన్నది. పిల్లల కోసం రచనలు చేసిన ఎందరో బాల సాహిత్యవేత్తలు, అలాంటి పిల్లల చేత రచనలు వ్రాయించి, పుస్తకాలు రూపొందించి బాల సాహిత్య వికాసానికి కృషి చేస్తున్న వారి ప్రయత్నం ప్రశంసనీయం.

పాఠశాల ఉపాధ్యాయులు, సాహిత్య సంస్థలు, బాల సాహితీ వేత్తలు చిన్నారులలో సాహిత్య అభిలాషను కల్పించి, వారి చేత రచనా వ్యాసంగం చేపడితే రానున్న రోజుల్లో మంచి సమాజం సృష్టించబడుతుంది. సాహితీ మార్గంలో పయనించే వారు సన్మార్గంలో వెళ్లగలరు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి భావి జీవితాన్ని బంగారుమయం చేసుకుంటారనేది నిజం.

ప్రభుత్వం కూడా బాలలను సాహిత్యం వైపు ఆకర్షించడానికి తగిన చర్యలు చేపట్టాలి. పాఠశాల స్థాయిలో కాని, మండల స్థాయిలో కాని ప్రభుత్వం విద్యార్థులకు బాల సాహిత్య రచనా శిక్షణా శిబిరాలు నిర్వహించాలి. పిల్లలకు ప్రముఖ సాహితీవేత్తలతో సాహితి సదస్సులు నిర్వహించాలి. సాహితీ సంస్థలు బాలల్లో సాహిత్య అభిరుచి పెంపొందించడానికి తరచుగా పోటీలు నిర్వహించి, బహుమతులు అందించాలి. విద్యాశాఖ విద్యార్థులలో పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగించడానికి నెలనెలా పాఠశాలల్లో కార్యక్రమాలు రూపొందించి, అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలి.

రేపటి తరానికి వారసులైన నేటి చిన్నారి బాలలకు చదువుతో పాటు ఆటలు, సాహిత్యం కూడా అంతే అవసరం. ఆటలు శారీరక వికాసాన్ని పెంపొందిస్తే, సాహిత్యం వారిలో నిక్షిప్తమై ఉన్న సృజనాత్మక శక్తిని రాబట్టేందుకు దోహదపడుతుంది. సాహిత్యాభిరుచి గల పిల్లలు చదువులో కూడా ముందుంటారనేది జగద్విదితమే. సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు రేపటి తరం కోసం ఒక అందమైన భవితవ్యాన్ని బాలల లోకానికి బహుమతిగా ఇవ్వాలి. బాల సాహిత్యాన్ని ప్రోత్సహించే ప్రతి ఒక్కరిని గుర్తించి గౌరవించాలి.

**భైతి దుర్గయ్య,** ఉపాధ్యాయులు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జక్కాపూర్
సిద్దిపేట జిల్లా, తెలంగాణ. సెల్ : 9959007914

# మీరే ఆ మనుషుల్లోని మనిషి, కృతజ్ఞతలు !

– కందుకూరి రమేష్ బాబు




***'మీరు సామాన్యులు కావడం ఎలా?' అన్న పుస్తకంలో నేను చర్చించిన అంశాలు రెండు దశాబ్దాల సన్నిహిత అధ్యయనం నుంచి, వందలాది సాధారణ వ్యక్తులతో ఏర్పడిన సామీప్యత నుంచి జనించినవే. ఆ క్రమంలో పుట్టిందే 'వ్యక్తి వికాసం కన్నా, జీవన వికాసం మిన్న' అనే భావన. 'శిఖరాలుగా ఎదగడం కాదు, మైదానాలుగా విస్తరించడం' అన్న ధోరణి. ఆ అనుభవ సారం నుంచి రాసే ఈ వ్యాసం మిమ్మల్ని తిరిగి సాధారణం చేయడంలో ఒక చిరు ప్రయత్నం చేస్తుందని ఆశిస్తూ మరి ఆహ్వానం.***

**మ**నం లోతుగా ఆలోచించకుండా అలవోకగా ఉపయోగించే పదాల్లో 'కామన్ మ్యాన్' ఒకటి. అలాగే 'సెలబ్రిటీ' మరొకటి.

నిజానికి ఈ రెండు పదాల్లో ఇమడని తనమే నన్ను సామాన్యశాస్త్రం రచనా వ్యాసంగంలోకి నెట్టింది. పదమూడు పుస్తకాలు రచించేలా, తర్వాత సామాన్యమైన వ్యక్తుల ఛాయా చిత్రాలతో నేటి వరకు పదమూడు ప్రదర్శనలు పెట్టేలా ప్రేరేపించింది.

నిజానికి 'కామన్ మ్యాన్' లేడు. అలాగే, సెలెబ్రిటీగా మీరు భావిస్తున్న వ్యక్తి నిజ అర్థంలో 'సెలబ్రిటీ' కూడా కాదు. 'సెలబ్రేటింగ్ ది ఆర్డినరీ' లేదా 'మీరు సామాన్యులు కావడం ఎలా?' అన్న దిశలో ఆ భావాన్ని అర్థం చేసే ప్రయత్నంలో మనం కొంచెం మాట్లాడుకోక తప్పదు.

అలవాటైన ధోరణిలో 'సామాన్యులు' అనగానే 'కామన్ మ్యాన్' అనుకుంటాం మనం. ఐతే, 'కామన్ మ్యాన్' ఎక్కడా లేడు. నిజానికి ఉన్నది 'ఆర్డినరీ మ్యాన్'. నిజానికి 'కామన్ మ్యాన్' అనే భావన ఒక కల్పన. అది 'సగటు మనిషి'ని చిత్రించే పదం. అలాంటి వ్యక్తి ఎక్కడా లేడు, ఉండరు కూడా. అతడిని ప్రభుత్వం తన మనుగడ కోసం కాగితంపై చూపిస్తుంది. ముఖ్యంగా ప్రణాళికా వేత్తల అధ్యయనాల్లో, నివేదికల్లో కాన వస్తుంది. అది ఆర్థిక కోణంలో చూపడానికి, తద్వార అతడి స్థితిని దిగజార్చి చూపేందుకు ఉపయోగపడింది తప్పా మరొకటి కాదు. మరో విధంగా చెప్పాలంటే, మెజారిటీ ప్రజలను ఆ పదం పేరిట దారిద్ర్య రేఖ కింద ఉంచడానికీ ఆ ప్రయోగం ఉపయోగపడింది.

నిజానికి అసమానతల సమాజంలో మొత్తం సంపద కొద్దిమంది వద్దే చేరినప్పటికీ, ఆ కొద్ది మంది తమ ప్రయోజనాలకు ఆటంకం లేకుండా నిరసన తలెత్తకుండా చూసుకునేందుకు, మొత్తం సంపదను సగటున విభజించి, గణించి, ప్రజలందరికీ ఆపాదించే ప్రయత్నంలో పుట్టిన పదం అది. ఆ సంపదను కాగితాల్లో తలా ఇంత పంచగా పుట్టిన వ్యక్తే కామన్ మ్యాన్. అతడి ఎక్కడా లేడు. అతడి పేరుతో ఎదిగింది ప్రభుత్వాలే. వాటిని నడిపే కొద్ది మంది వ్యక్తులే. కాబట్టి మనుషులను సగటు మనిషి (కామన్ మ్యాన్)గా కాకుండా సాధారణ వ్యక్తి (ఆర్డినరీ)గా చూడటం అవసరం. అదే వాస్తవికత. కాబట్టి చీమూ నెత్తురూ ఆత్మా ఉన్న మనుషులను గురించి మాట్లాడేటప్పుడు మనకు దశాబ్దాలుగా ప్రభుత్వ దృక్పథంలో జనించిన కామన్ మ్యాన్‌ను తెలిసో తెలియకుండా ఆదరించిన ఫలితంగా మెజారిటీ ప్రజలను మనం పెదవాళ్ళుగా, దరిద్రులుగా, అభాగ్యులు, అనాథలు, నిస్సహాయులుగా చూసే అలవాటు ఏర్పడింది. కానీ వారలా లేరు. ఉండరు. ఇదంతా కూడానూ ఒక్క ఆర్థిక కోణంతో పరిశీలించి చేసిన అంచనా ఫలితంగా జరిగిన అనర్థం అని భావిద్దాం.

ప్రభుత్వాల గణాంకాల కారణంగా బక్క జీవులుగా సన్న జీవులుగా లెక్కింపబడి వివిధ సంక్షేమ పథకాల నుంచో లేదా ఉపాధి హామీ వంటి పథకం రూపంలో లేదా మరో రకంగా మనుషులు పేదవారుగా గుర్తింపులోకి వచ్చారు. అత్యధిక జనం ఆ ప్రయోగంలో ఒదిగిపోయారు. అందుకే లెక్కల్లో పుట్టిన కామన్ మ్యాన్‌ని వదిలేయవలసి ఉన్నది. తద్వారా బీదరికం గాటున గణించబడిన మనుషులను అలా చూడటం మానేయగలిగితే ప్రతి ఒక్క వ్యక్తీ స్వీయ అస్తిత్వంలో భాగంగా సాధారణ త్వరలోనే గొప్పగా

